ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 19 జనవరి , 2025 | పేజీలు :06

## సర్వర్‌లో సమస్య...
# నిలిచిన భూ రిజిస్ట్రేషన్లు
### గత మూడు రోజులుగా ఇదే తీరు
### ఇబ్బందుల్లో క్రయవిక్రయదారులు



**ప్రజాపక్షం/ఎడపల్లి :** వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కోసం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన క్రయవిక్రయదారులు సర్వర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ధరణి పోర్టల్‌లో స్లాట్ బుక్ చేసుకొని ప్రభుత్వానికి చలాన్ల రూపంలో లక్షలాది రూపాయాలు చెల్లించి రిజిస్ట్రేషన్ల కోసం వస్తే సర్వర్ సమస్య ఉన్నదని సిబ్బంది చెప్పడంతో క్రయవిక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఇదే తంతు జరుగుతుండటంతో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి సాయంత్రం వరకు వేచి చూసి రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో ఇంటిబాట పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా దాదాపు 18రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినట్లు సమాచారం.

## రోడ్డు కొత్తదైన పరిష్కారం కానీ
# సమస్యలు



### నడిరోడ్డుపై గుంతలు..నీరు నిలువ

**ప్రజాపక్షం/ముథోల్ :** ముథోల్ నియోజకవర్గ ప్రజలకు సమస్యలు నిరంతరం వెంటాడుతూనే ఉన్నాయి.బస్టాండ్ నుండి గాంధీ చౌక్ వరకు సరైన రోడ్డు లేక చిన్న పాటి చినుకు పడ్డ కాలినడకన నడిచే వ్యక్తులకు వాహనదారులకు ఇబ్బందే.అయితే ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ హయాంలో జ్యోతిరావు పూలే చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి 70 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు.మొదటి విడతలో మహాలక్ష్మి ఆలయం వరకు మిగిలిన రోడ్డును నిర్మించారు.రెండవ విడతలో నిర్మించిన రోడ్డుకు నెలరోజులు కూడా పూర్తి కాలేదు.కొత్తగా నిర్మించిన నడి రోడ్డుపై నీరు నిలవడం ఏందని స్థానికులు చింతిస్తున్నారు.ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే వర్షాకాలంలో తమ పరిస్థితి ఏందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో అధికారుల నిర్లక్ష్యంతో రో డ్డు నిర్మాణం సరిగా జరగలేదు.సరైన కొలతలతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లైతే ఇలాంటి సమస్యలు ఉండవంటున్నారు. ఇటీవల నిర్మించిన రోడ్డుపై నీరు నిలవడంపై.. పంచాయతీ రాజ్ ఏఈ సురేందర్ తో వివరణ రోడ్డు నిర్మించి నెలరోజులు కూడా కాలేదని ఇప్పటికే రోడ్డుపైనీరు నిలవడం ఏందని పంచాయతీ రాజ్ ఏఈ సురేందర్ తో వివరణ కోరగా అక్కడ నీరు నిలవడానికి గల కారణం తెలుసుకుని నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి/కుంటాల :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్ కార్డులు),ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.కుంటాల మండలం లింబా(కే) గ్రామంలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు.వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను,సర్వే బృందాలు సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్ స్థలాలను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని,తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆమె ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయి పరిశీలన కొనసాగుతోందని తెలిపారు.ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు.అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి,21 నుండి 24వ తేదీ వరకు ఎంపిడిఒలు,తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు.గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు.ఈ నెల 26వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్ కార్డులు),ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు.అంతకు ముందు కుంటాల మండల కేంద్రంలోని పశు వైద్య శాల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ఆసుపత్రి పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని ,పచ్చదనం పెంపొందేల విరివిగా మొక్కలు నాటాలనిసూచించారు.ఆస్పతిలోని అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు.డ్రగ్స్ స్టోరూమ్‌ని పరిశీలించి గడుపు తీరిన మందులను వెంటనే తీసివేయాలని రికార్డులలో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం పౌర సేవా కేంద్రం,మండల గ్రంథాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్ డి.ఎస్ ఓ కిరణ్ కుమార్,తహసీల్దార్ అజీజ్,తదితరులు ఉన్నారు.

# బీరులో 'రబ్బర్ 'కంగుతిన్న యువకులు






### బాధ్యాతరహిత్యంగా సమాధానం ఇచ్చిన వైన్స్ నిర్వాహకులు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** పలువురు యువకులు కలిసి సరదాగా మద్యం సేవించడానికిఆర్.సి బీరులను కొనుగోలు చేసి అనంతరం సేవించడానికి బీరు సీసాను గమనించగా బీరులో రబ్బర్ కనిపించడంతో యువకులు ఒక్కసారిగా కంగుతిన్నారు. యువకులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలోని వెంకట సాయి వైన్స్ లో శనివారం రోజున మధ్యాహ్నం సమయంలో పలువురు యువకులు కలిసి వెంకట సాయి వైన్స్ లో ఆర్.సి బీర్లను కొనుగోలు చేసుకొని వెళ్లి తాగుదామని చూడగా ఆర్.సి బీరులో రబ్బర్ రావడాన్ని గమనించిన యువకులు ఒక్కసారిగా కంగుతిన్నారు. తిరిగి వెంకట సాయి వైన్స్ వచ్చి నిర్వాహకులను ప్రశ్నించగా నిర్వాహకులు పొంతనలేని సమాధానం ఇస్తూ మీకు కావాలంటే బీర్ కు బీర్ కు ఇస్తానని బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ యువకులను మీకు ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అని సమాధానం ఇవ్వడంతో యువకులు వైన్స్ నిర్వాహకులను మధ్యాహ్నం సమయంలో కాబట్టి వారు గమనించారని అదే రాత్రి సమయంలో ఐతే యువకులకు బిరులోని రబ్బర్ ఏర్పడకుండా ఆ బీర్ తాగితే వారికి ఏమైనా ప్రమాదం చోటుచేసుకుంటే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించగా వైన్స్ నిర్వాహకులు మీరు ఏమైనా చేసుకోండి అని అశ్రద్ధగా సమాధా నం ఇచ్చారని యువకులు తెలిపారు. వెంకట సాయి వైన్స్ లోని బీర్లు నాణ్యత లేకుండా వస్తున్నాయని అనుమానం వ్యక్తంఅవుతుందని పలువురు మందుబాబులు ఆరోపణలు చేస్తున్నారు. ఇకనైనా జగిత్యాల ఎక్సైజ్ అధికారులు స్పందించి నకిలీ బీరులను అమ్ముతున్న వైన్స్ లపై తనిఖీలు నిర్వహించి నకిలీ బీరులు అమ్ముతున్నాబీర్లలలో రబ్బర్, చెత్త, ఇనుప కడ్డీ, తీగ ముక్కలు వచ్చిన వైన్స్ ల లైసెన్స్ రద్దు చేయాలని యువకులు, మందుబాబులు కోరుతున్నారు.

### జగిత్యాల ఎక్సైజ్ సిఐ సర్వేశ్వర్ రావు వివరణ :

జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలోని వెంకట సాయి వైన్స్ లో పలువురు యువకులు ఆర్.సి బీర్లలను కొనుగోలు చేయగా బీరు సీసాలో రబ్బర్ కనిపించిందని, వెళ్లి వైన్స్ నిర్వాహకులను ప్రశ్నించగా నిర్వాహకులు పొంతనలేని సమాధానం ఇచ్చారని దీనిపై జగిత్యాల ఎక్సైజ్ సిఐ సర్వేశ్వర్ రావు వివరణ కోరగా పూర్తి విషయం తెలుసుకొనితాగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జగిత్యాల ఎక్సైజ్ పరిధిలోని వైన్స్, బార్ రెసారెంట్స్ లలో ఎవరైనా నకిలీ మద్యం అమ్మినా, అమ్మనట్టు తెలిసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, సంబధిత వైన్స్, బార్ రెసారెంట్స్ లైసెన్స్ రద్దు చేస్తామని జగిత్యాల ఎక్సైజ్ సిఐ సర్వేశ్వర్ రావు హెచ్చరించారు.

ఫోటో జగిత్యాల రూరల్ 02

# 'ఖని'ఆస్పత్రి నిర్వహణ తీరుపై కలెక్టర్ తనిఖీ



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. పారిశుధ్యం నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో సిబ్బంది ప్రవర్తించే తీరు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలోని లేబర్ రూమ్, ఎం.ఐ.సి.యూ., నూతన మెడికల్ వార్డు, ఐసీయూలను కలెక్టర్ పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత సక్రమంగా లేదంటూ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఔట్ పెషెంట్లు వచ్చే సమయంలో వైద్యులు అందుబాటులోఉండాలన్నారు. అవసరమైన శస్త్ర చికిత్సలు చేపట్టాలన్నారు. అనంతరం సమీపంలోని నర్సింగ్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థుల తరగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ తనిఖీలో ఆర్.ఎం.వో. డాక్టర్ రాజు, వైద్యులు రేణుక, అశోక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ సుశీల, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎంఎల్సి జీవన్‌రెడ్డి నివాసం ఇందిరాభవన్‌లో శనివారం తెలంగాణ పత్రికా క్యాలెండర్‌ను ఎంఎలసి జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్సి మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు శ్రీనివాస్, సుధీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వే పరిశీలన



**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని ఖద్లాపూర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డుల సర్వే తీరును శనివారం డిఎల్‌పివో నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధన ప్రకారమే రేషన్ కార్డు లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నిర్వాసితుల ప్లాట్లలో సౌకర్యాలు కల్పించాలని వినతి

**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి నిర్వాసిత వెంకట్రావు పల్లె, పోచంపల్లి గ్రామాలకు చెందిన ప్రజలకు పెంచికల్ పేట్ లో కేటాయించిన స్థలం గల ప్లాట్లలో సౌకర్యాలు కల్పించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ.. శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలోని పెంచికల్ పేట్ లోని కమ్యూనిటీ హాల్ లో సింగరేణి ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించేందుకు హాజరైన ఆర్.జీ 2జీ. ఎం బండి వెంకటయ్యకు నిర్వాసితుల పక్షాన పల్లె నారాయణ వినతి పత్రం అందజేశారు. సింగరేణి యాజమాన్యం అప్పట్లో పెంచికల్ పేట్‌లో పునరావాస కల్పన కోసం గత 20 ఎళ్ల క్రితం స్థలం కేటాయించిన పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇంకా చాలా మంది గృహాలు నిర్మించుకోలేక పోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్లాట్ల స్థలంలో సీ. సీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, విద్యుత్ లైన్ తదితర సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలుచేపట్టాలని కోరారు. పేట్‌లో గల వాగుల్లో నీటి నిల్వ ఉండేలా చెక్ డ్యామ్ లా నిర్మాణాలు చేపట్టాలని కోరారు.



## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన విద్యాశాఖాధికారి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న విధానాన్ని జిల్లా విద్యాధికారి రామా రావు తనిఖీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే నవోదయ పరీక్షకు జిల్లాలో నిర్మల్ లో3,బైంసా లో 3,కేంద్రాలు కేటాయించామని,ఈ 6 కేంద్రాలలో 1479 మంది పరీక్షకు హాజకు కావలసి ఉందగా,మొత్తం 1310 మంది పరీక్షకు హాజర య్యారని,169 మంది గైర్హాజర య్యారని తెలిపారు.పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న తీరును అన్నీ గదులు తిరిగి,తనిఖీ చేశారు.పరీక్ష అనంతరం,పరీక్షలో విద్యార్థుల విజయాన్ని కోరుతూ, వారితో ఫోటోలు కూడా దిగారు.అలాగే జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ పద్మ నిర్మల్,మంజులాపూర్ లోని విజయ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నవోదయ ప్రవేశ పరీక్షను తనిఖీ చేశారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్‌లు,ముఖ్య పర్యవేక్షకులు, శాఖాధికారులు,జిల్లా పరీక్షల బోర్డు సహాయ కార్యదర్శి భానుమూర్తి, ఇన్విజిలేటర్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందకృష్ణపై వ్యాఖ్యలు చేసినవారిపై కేసులు నమోదు చేయాలి




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకోసం 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగపై చేసిన వ్యాఖ్యలను సుమోటాగా తీసుకొని మాల నాయకులపై కేసులు నమోదు చేయాలని వివిధ పార్టీలకు చెందిన మాదిగ నేతలు మామిడిపల్లి బాపయ్య, పల్లె సదానందం, మలారపు అరుణ్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగ ఉపకులాల వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ల అమలు అధికారాలను ఆయా రాష్ట్రాలకు సుంప్రిం కోర్టు అప్పగించిందని, అయినప్పటికీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడాన్ని ఆక్షేపించారు. మాదిగలు ఓట్లు వేయకపోతే తండ్రి, కొడుకు, బాబాయి గెలిచేవాడా అని ప్రశ్నించారు. మందకృష్ణ చేస్తున్న న్యాయ పోరాటానికి రాష్ట్రంలోని అన్ని బిసి, ఇతర సంఘాలు మద్దతుగా నిలిచాయని, వర్గీకరణను అడ్డుకుంటే మాలలు ఒంటరివారవుతారని అన్నారు. ఈనెల 21న పెద్దపల్లికి మందక్రిష్ణ మాదిగ రానున్న నేపధ్యంలో అన్ని రాజకీయ పార్టీలలోని మాదిగ నేతలు తరలిరావాలనితరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వడకాపురం ఆనంద్, కుక్క వంశీ, కట్కూరి సందీప్, బండ కరుణాకర్, చిలుముల కుమార్, సిందే శివసాయి, బొంకురి సాగర్, చిప్పకుర్తి సతీష్, కీసరి రాజేష్, పాల్గొన్నారు.

## పిఎంజె జ్యువెల్లరీ నూతన స్టోర్ ప్రారంభం

### పిఎంజె జ్యువెల్స్ నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం అభినందనీయం

### ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** పిఎంజె జ్యువెల్లరీ షోరూం నిజామాబాద్‌లో ఏర్పాటు చేయటం అభి నందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శనివారం తెలంగాణలోని పిఎంజె షోరూమ్‌ల వరుసలో మరో కొత్త అవుట్‌లెట్‌ను ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా, సిగ్గా హాస్పిటల్ చైర్మ న్, ఒలంపిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గడిల రాములు, పిఎంజె జ్యువెల్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ మహేశ్వరం మదన్‌కుమార్, పిఎంజె జ్యువెల్స్ జిల్లా స్టోర్ హెడ్ వడ్నాల కమల్‌లతో కలిసి ఈ కొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించి మాట్లాడారు. దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయిన పిఎంజె జ్యువెల్స్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో కొత్త షోరూమ్‌ను ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. ఈ ఎలైట్ షోరూమ్ పిఎంజె నమ్మకమైన కస్టమర్లతో నిండిపోయిందన్నారు. నిజామాబాద్‌లోని స్థానిక కస్టమర్ల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని ఈ స్టోర్ ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. ముఖ్యంగా వజ్రాలు, బంగారం, విలువైన రాళ్లతో కూడిన డిజైన్ల విస్తృత ప్రదర్శన ఉంటుంది. పిఎంజె ఆధ్వర్యంలో అత్యుత్తమ కలెక్షన్‌తో పాటు ఇంతకుముందు చూడని డిజైనర్ ఆభరణాల శ్రేణి, హ్యాండ్‌మేడ్ ఆభరణాల సృజనాత్మకతతో పాటు ప్రాంతీయ సాంస్కృతిక, వివాహ ఆభరణాల ప్రదర్శనే కాకుండా ఆఫీస్, పార్టీవేర్, సాధారణ రోజువారి దుస్తులకు తగిన తేలికపాటి క్రియేషన్లు స్టోర్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. దక్షిణ భారతదేశంతో పాటు యుఎస్‌ఎ అంతటా విస్తరించి ఉన్న పిఎంజె స్టోర్ల వృద్ధిలో ఈ నూతన చేరిక దూకుడుగా ముందుకు సాగుతున్న ఈ బ్రాండ్ విస్తరణ ప్రణాళికలను ప్రతిబింభిస్తుంది. పిఎంజె జ్యువెల్‌లోని డిజైన్లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన నైపుణ్యం, కళాత్మకతలను ప్రతిబింభిస్తాయి. ఈ శుభ సందర్భంగా పిఎంజె సంస్థకు చెందిన విశ్వసనీయ కస్టమర్లు పాల్గొని ఈ వేదికలో ప్రదర్శించబడిన కొత్త డిజైన్లపై ఓ లుక్కేశారు.

## 26లోగా సర్వే పూర్తి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ అంకిత్



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సర్వే కొనసాగుతున్నందున అధికారులు పకడ్బందిగా సర్వే చేపట్టాలని, సర్వేను 26లోగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ సూచించారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో రేషన్ కార్డుల కోసం నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. పథకాలు అర్హులకు తప్ప అనర్హులకు రైతు భరోసా, రేషన్‌కార్డులు అందరాదన్నారు. సర్వే వివరాలు గ్రామ సెక్రటరీ, వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గృహ యాజమాన్యలను ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ కార్డులు, ఉపాధి హామీ ఆత్మీయ భరోసా,రైతుభరోసా వంటి పథకాల వివరాలు, స్థానిక అధికారులు చేపడుతున్న సర్వే వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు పక్కగా ఉండాలని, ఎలాంటి తప్పిదాలు లేకుండా సర్వే పకడ్భందిగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎవో సిద్ధిరామేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం / ఆర్మూర్:** మండలంలోని చేపూర్ గ్రామంలో ఉపాధి పీల్డ్ అసిస్టెంట్ రజిత వారి అమ్మ ముత్తమ్మ ఇటీవల మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి శనివారం వారి ఇంటికెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, క్రిస్టియన్ మైనార్టీ మండల అధ్యక్షుడు కంపదండి వినోద్ కుమార్, నాయకులు బద్దం రాజు, పట్నం భాస్కర్, గంగామోహన్, గంగాసాయన్న, డి. సాయన్న తదితరులున్నారు.

## నిఖిల్ కుమార్‌కు సన్మానం




**ప్రజాపక్షం / ఆర్మూర్:** బజాజ్ అలియంజ్ లైఫ్ ఇన్సురెన్సు డిఈవో ఎం.సృజన్ కుమార్ ఆద్వర్యంలో నిఖిల్ కుమార్‌కు శనివారం ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా డిప్యూటి వైస్ ప్రెసిడెంట్ ధీరజ్ దాడ్లాని, రీజినల్ హెడ్ డి.అంజన్న, బ్రాంచ్ మేనేజర్ సయేందర్, ఇజ్రాయిల్ గంగాధర్, గాంధీ, డివోలు, ఏఎస్ఓ, ఏజెంట్ మిత్రులు, కస్టమర్లు, ఎం నిఖిల్ కుమార్, నాలుగు కోట్ల ప్రీమియం పూర్తి చేసిన సందర్భంగా శనివారం ఆర్మూర్ మునిసిపల్ పట్టణ కేంద్రంలోని సప్తగిరి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా డిప్యూటి వైస్ ప్రెసిడెంట్ ధీరజ్ దాడ్లాని, రీజినల్ హెడ్ డి.అంజన్న, బ్రాంచ్ మేనేజర్ సయేందర్, లక్ష్మి, ఇజ్రాయిల్ గంగాధర్, గాంధీ, డివోలు, ఏఎస్ఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం అందజేత



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి ఉత్తీర్ణతలో మంచి ఫలితాలను అందిస్తూ మండలంలో మంచి గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జమున తనదైన శైలిలో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో శనివారం నుంచి విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని జమున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు అమర్నాథ్‌రెడ్డి,కర్ణాకర్,సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్,బాలచంద్రుడు ,కుమారస్వామి, చంద్రశేఖర్,శరత్ చందర్, విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి రాక

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కోసం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం పర్యటించనున్నారు. ముందుగా జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల అధికారులతో రైతు భరోసా స్కీం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీం, ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం పోలీస్ కమీషనరేట్ కార్యా లయంలోని పోలీసు భరోసా సెంటర్‌ను ప్రారంభించనున్నారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గోల్ హనుమాన్ రిజర్వాయర్ వద్ద నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ జోనల్ ఆఫీసర్ ప్రారంభం, వరదలు, తుఫాన్ల నీటి కాలువల నిర్మాణం, మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు అమృత్‌పథకంలో భాగంగా 380 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన బండ రామ కృష్ణ (30) అనే యువకుడు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్ర వారం రాత్రి మృతి చెందాడు. ఈ నెల 9న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించిన రామకృష్ణ ను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతికి గల కారణాలు పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు.

# ఎస్‌సి కాలనీల్లో కల్వర్టు నిర్మాణం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని తేజపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో గత ప్రభుత్వ నిర్మించిన సీసీ రోడ్డు కి కల్వర్టు నిర్మించక నానా అవస్థలు పడుతున్న కాలనీవాసులు బాధను చూసి బోథ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,తన సొంత డబ్బులతో శనివారం కల్వర్టు నిర్మాణం చేశాడని కాలనీవాసులు పేర్కొన్నారు.ఆయన సేవలకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

# పదవీ విరమణ



**ప్రజాపక్షం/సోన్ :** సోన్ మండలంలోని న్యూ వెల్మల్ తపాల శాఖ లో 44 సంవత్స రాలుగా అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మెన్ గా పనిచేసి విరమణ పొందుతున్న ఎండి రఫీ ముద్దీన్ కు సోన్ బ్రాంచ్ లో శనివారం వారు చేసిన సర్వీస్ సేవలను కొనాయా డుతూ ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో ఎస్.పి.ఎం. రవీందర్,బిపిఎం లు సిద్దారాములు,విజయ, మహేష్, గణే ష్, సుశిత్,నగేష్ భూమేష్ పాల్గొన్నారు.

# 30,31న బీడి ఫెడరేషన్ మహా సభలు

## జిల్లా బీడి ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కడారి రాములు, అధ్యక్షురాలు అనసూయ



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఈ నెల 30,31 న కోరుట్ల పట్టణం లోని పద్మశాలి సంఘ భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే బీడి ఫెడరేషన్ మహా సభలు,బహిరంగ సభలను విజయవంతం చేయాలని జిల్లా బీడి ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కడారి రాములు,అధ్యక్షు రాలు ఏవి అనసూయ పిలుపునిచ్చారు.శనివారం శుభాష్ నగర్ లోని జిల్లా ఏఐటియుసి కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు.గ్రాట్యుటీ చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం చెల్లించే కరువు భత్యం,కనీస పెన్షన్ చెల్లించా లని పోరాటాలు చేయాలన్నారు.కార్మికులకు ఉచిత వైద్యం,ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,బీడి కట్టలపై 85 శాతం డేం.ర్ గుర్తు తొలగించాలని, తుని కాకు,బీడి కట్టల కొనుగోలు అమ్మకాల పై జీఎస్‌టీ తొలగిం చాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీడి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అజ్జ వేణు,సుంకనపెల్లి శాంత,వెలిజాల లక్ష్మి ,పొన్నం సరోజ,ఎల్ల సత్తక్క పాల్గొన్నారు.

# ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రామగిరి:**ఎస్సీ ఎస్టీ సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం2025 నూతన క్యాలెండర్ ను రామ గుండం ఆర్జీ 3 , ఆర్జి 2, జిఎంకార్యాలయంలో శనివారం వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో జిఎంలు నరేంద్ర సుధా కరరావు, బండి వెంకటయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. సింగరేణి సంస్థలో పని చేసే ప్రతి కార్మికుడు ఐక్యత తో పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడా లని ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరిగి సిం గరేణి సంస్థఅధికాలాభాలు సాధించాలని కోరారు.ఈ కా ర్యక్రమంలోఎస్ఓటు జిఎం జి,రఘుపతి, ఏఎస్ఓ, సం తోష్ కుమార్, అధికార ప్రతినిధి అనిల్ కుమార్, డీజీఎం సివిల్ ధనంజయ్, సివిల్ ఇంజనీర్ రాజు, జనరల్ సెక్ర టరీ ఆంతోటి నాగేశ్వరరావు, కేంద్ర కమిటీ సభ్యుడు ఇరు గురాల శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, ఆర్జి 2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ బొక్కల శ్రీనివాస్, శ్రీరాం పూర్ ఏరియా కమిటీ సభ్యుడు డేగల ప్రవీణ్‌లున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



## మున్సిపల చైర్మన్ గంద్రత్ ఈశ్వర్

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** నిర్మల్ పట్టణంలో స్వయం సహా యక సంఘాలు అభివృద్ధిలో ముందుండాలని మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ అన్నారు. మహిళల ద్వారా నిత్యా వసరాలు అయినా డిటర్జెంట్,ఫ్లోర్ క్లీనర్,టాయిలెట్ క్లీనర్ లాంటి వస్తువులు తయారు కేంద్రాన్ని సంఘ మహిళలతో కలిసి మున్సిపల్ చైర్మన్ శనివారం ప్రారంభించారు. ప్రోడంక్ట్స్ తయారు చేయు సంబంధిత యంత్రాన్ని బటన్ వేసి స్టార్ట్ చేశారు. అనంతరం వారిని అభినందిచారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ వసతులు కల్పించాలని ఆధికారులను కోరారు.ఇలాంటి శిక్షణలు ఇడిఐఐ సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మ పీడీ సుభాష్,ఇడిఐఐ సంస్థ ప్రతినిధులు అలేఖ్య, రవి,దేవేందర్ లతో పాటు మెప్మ సిబ్బంది ఆర్పీలు,పాల్గొన్నారు.తయారీ దారులు మంచి నాణ్యతను పాటించి మార్కెట్లో ముందుం డాలని ఆశించారు.కౌన్సిలర్ నామేడ రమ్యవిజయ్,మాజీ కౌన్సిలర్ ధర్మజి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



**ప్రజాపక్షం/మామడ :** మామడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను శనివారం రోజున సందర్శించిన జిల్లా విద్యాధికారి రామారావు ఉపాధ్యాయులకు పాలు కీలక సూచనలు చేశారు.అనంతరం పదవ తరగతికి బోధించే విషయ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పరచి,విద్యార్థుల ఎఫ్ ఏ నెటు పుస్తకాలు,నోట్ బుక్స్,ప్రాజెక్ట్ బుక్స్,అలాగే విద్యార్థుల ప్రగతిని తెలిపే మార్క్స్ జాబితా ను పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబితాను కా ర్యాలయ గది,తరగతి గదిలో ప్రదర్శనగా ఉంచాల న్నారు.ఉపాధ్యాయులు కూడా పాఠశాలకు క్రమం తప్ప కుండా హాజరు కావాలని, పదవ తరగతి విద్యార్థుల భవి ష్యత్ దృష్ట్యా అత్యవసరమైతే తప్ప సెలవులు వినియోగిం చుకోరాదని తెలిపారు.ఉపాధ్యాయులతో చర్చించి,విద్యా ర్థులు వెనుక బడిన అంశాలను గుర్తించి,పునశ్చరణ చేయా లని వారికి సూచించారు.పదవ తరగతి విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని,ఉదయం సాయంత్రం వేళ నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరులో ఉండాలని, ఉపాధ్యాయులు చెప్పే అంశాలను జాగ్రత్తగా విని,తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్,జిల్లా పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి భానుమూర్తి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# టివి ఫైబర్ ఎండి గ్రామ సందర్శన



**ప్రజాపక్షం/ముత్తారం :**రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని గత నెల ఇంటింటికి ఇంటర్నెట్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసిన విషయం తెలిసిందే అందులో భాగంగా శనివారం టిఫైబర్ ఎండి వేణు ప్రసాద్ అడివి శ్రీరాంపూర్ ని సందర్శించి ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఎలా జరుగుతుంది. వాటిలో నాణ్యతలో ఏమైనా లోపాలు ఉన్నాయ అని ప్రజలను తెలుసుకోవడం జరిగింది. ఎలా ఇంటర్నెట్ సేవలు అందుతు న్నాయని వారు పర్యవేక్షించడం జరిగింది. అలాగే గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయమును జిల్లా పరిషత్ పాఠశాలను కూడా సందర్శించి పిల్లలకు ఆన్లైన్ క్లాసెస్ ఎలా జరుగుతున్నాయని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు టీ ఫైబర్ వారు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని వారు చెప్పడం జరిగింది. అలాగే పయనీర్ కంపెనీస్ సిబ్బందికి అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజలకు అంతరాయం లేకుండా ఇంటర్నెట్ మరియు టీవీ సేవలు నాణ్యతతో కూడినవి అందుబాటులో అతి త్వరలో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. వీరితోపాటు అధికారులు ప్రణవ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్టు గౌరవాధ్యక్షుడిగా తహసీల్దారు ఎంపిక



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రం లో శనివారం అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్టు సమావేశం జరి గింది. ఈ సమావేశంలో ట్రస్టు గౌరవ అధ్యక్షుడిగా అంతర్గాం తహ సీల్దారు తూము రవీందర్ పటేల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రస్టు చైర్మన్ అంగోతు రవినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా తహ సీల్దారు టి.రవీందర్ పటేల్ మాట్లాడుతూ సేవా భావంతో ట్రస్టు పెట్టి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న ట్రస్టు సభ్యులను అభినందిం చారు. ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు సహాయ, సహకారాలు అందస్తామన్నారు. గౌరవ అధ్యక్షు డిగా ఎన్నికైన తహసీల్దారు టి.రవీందర్ పటేల్‌ను ట్రస్టు సభ్యులు సన్మానించారు. ఇందులో ట్రస్టు ఉపాధ్యక్షులు సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీకాంత్, కోశాధికారి అప్పాల శ్రీకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శి కోల ప్రణీత్‌గౌడ్, మాడ శ్రీకాంత్‌రెడ్డి, మాడ అనిల్ రెడ్డి, సాయి, మండల ప్రముఖులు మాడ నారాయణ రెడ్డి, అంగోతు శ్రీనివాస్, యువకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** జోహార్‌పూర్ గ్రామానికి చెందిన బొంబాయి రాజు (35),అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకో వడం జరిగింది.వీరికి ఇద్దరు ఆడపిల్లలు వున్నారు.ఉండడానికి ఇల్లు లేక తినడానికి తిండి లేక ఆ కుటుంబం దినంగా ఎదురుచూస్తుంది అది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమా రుడు దిగంబర్ వారికి తన వంతుగా రూ.2000లు నిత్యావసర సరు కులు ఇవ్వడం జరిగింది.రాబోవు రోజుల్లో ఆ కుటుంబానికి ఇంకా సహాయం చేయడానికి ఎల్లపుడూ ఉంటానని వారికి భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పోతన్న, యోగేష్,సాయికుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సంఘటితంగా ఉండడమే తమ లక్ష్యం

## భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ రావు



**ప్రజాపక్షం/ముధోల్:** రైతులు సంఘటితంగా ఉంటూ సమస్యల పరిష్కారం చేయడమే తమ లక్ష్యమని భార తీయ కిసాన్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబీర్ ఆనంద్‌రావు అన్నారు.శనివారం మం డల కేంద్రం లోని ఆయా వీధులలో రైతులతో కలిసి కమిటీ సమావే శాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ సంఘం పరిష్కరి స్తుందని రైతులు తమ సంఘంలో సభ్యత్వం తీసుకో వాలని కోరారు. అదేవిధంగా యువ రైతులకు లాభా ర్జనే ధేయంగా వ్యవసాయ రంగంలో అవలంబించా ల్సిన పలు సూచనలు అందిస్తామని తెలిపారు.రైతు లందరు ఎంతో ఉత్సాహంగా ముం దుకు వచ్చి రైతు సంఘం ఏర్పాటు లో భాగస్వాము లు కావాలని పిలు పునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం సభ్యులు సాయిరెడ్డి, దేవన్న, శ్రీనివాస్ రెడ్డి,మాజీ గ్రామ సర్పంచ్ రాజేందర్,మాజీ ఎంపీటీసీ దేవోజి భూమేష్,నాయకులు తా టివార్ రమేష్, జం బుల సాయి ప్రసాద్, రైతులు రమాకాంత్, స్వామి గౌడ్,మేకల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం..ఎమ్మెల్యే

స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ హవా ఉండాలి

కోట్ల రూపాయల అప్పులతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని, ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కనబడాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని వీవీఆర్ గార్డెన్‌లో శనివారం బూత్ కమిటీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కోట్ల రూపాయాలు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. దీంతో రాష్ట్రం అప్పుల పాలైందని ఆరోపించారు. సమాజానికి ఏదైనా పనులు చేస్తే పది కాలాల పాటు గుర్తుండాలని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా పని చేసిన ప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎడపల్లి మండలంలో రైతుల పంటలు కాపాడటానికి సాగు నీరు, తాగునీటి అవసరాలకు కోట్ల రూపాయాలు వెచ్చించి అలీసాగర్ లిఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి వేలాది ఎకరాలకు సాగు, తాగునీళ్లు ఇస్తున్నామ న్నారు. ఈ లిఫ్ట్ ద్వారా ఎడపల్లి, రెంజల్, బోధన్, నిజామాబాద్‌కు సాగు,తాగునీరు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కేసీఆర్‌కు కనిపించలేదా..? అని ప్రశ్నించారు. రైతుల రుణమాఫీ చేస్తూ 21వేల కోట్లు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. రైతుల పట్ల గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేశారన్నారు. తెల్ల రేషన్ కార్డులు, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లు ఊరుస్తున్నాయని ఆరోపించారు. అర్హులైన పూర్తి పేద లకు, అద్దె ఇంట్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, పేదలను గుర్తించి అధికారులు నివేదిక తయ్యారు చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశా లలో చేర్పించాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తూ వారికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. ఉపాధ్యా యులు ప్రతి విద్యార్థి 75శాతం మార్కులు తగ్గకుండా ఉత్తీర్ణత సాధించేలా విద్య బోధన ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ , షాదిముబా రక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్, సోసైటీ ఛైర్మన్లు సత్యనారాయణ, పోల మల్కారెడ్డి, మాజీ జెడ్‌పివైస్ ఛైర్మన్ రజిత యాదవ్, ఎన్‌సిసిఎల్ జిల్లా అధ్య క్షుడు లింగం, ఎడపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బంజా కామప్ప, తహసీల్దార్ ధన్వాల్, ఎంపిడిఒ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొబ్బిలి శ్రీనివాస్, కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య యాదవ్, శంకర్ నాయుడు, రాధా కిషన్ గౌడ్, విజయ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, అమనుల్లా, నీరడి రవి కుమార్, బుద్ద పోశెట్టి, సంజయ్, ఏజాజ్, కృష్ణ, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చేసిన సేవలు ఆదర్శనీయం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఎన్టీ ఆర్ చేసిన సేవలు ఆదర్శనీ యమని ఆయన కు సాటి ఎవరు రారని టిడిపి జిల్లా అధ్యక్షు లు దేగాం యాదాగౌడ్ అన్నారు. శనివారం టిడిపివ్యవస్థాపకులు నందమూరి తారక రా మారావు 29వ వర్ధంతి సందర్భంగా దుబ్బ ప్రాంతంలోటిడిపినాయకులు అంభికా సత్య నారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు దేగాం యాదా గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## రసాభాసగా జిల్లా మున్సిపల్ సమావేశం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగర పాలక సంస్థ చివరి కౌన్సిల్ సమావేశం శనివారం రసాభస గా మారింది. చివరి సమావేశంలో ఎలాంటి తీర్మానాలు చే యకుండా ముగించటం పట్లబిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన కార్పోరేటర్లు మేయర్ నీతూకిర ణ్, కమీషనర్ దిలీప్‌కుమార్ ఛాంబర్ ముందు బైఠాయిం చారు. తీవ్ర ఆందోళనకు దిగడం గమనార్హం. పోలీసుల బ ందోబస్తు మధ్య సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించట ంతో కార్పోరేటర్లు నిరసనకు దిగారు. ప్రధానంగా చివరి స మావేశంలో ఎలాంటి చర్చ జరగకపోవటంపై కార్పోరేటర్లు నగర మేయర్, కమీషనర్ తీరు పట్ల మండిపడ్డారు. అంత కు ముందు గత ఐదేళ్ల బల్దియా పాలనపై నివేదికను స్వ యంగా మేయర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా 39 అంశాలపై సభ్యుల మద్దతుతో ఆమోదం తెలిపినట్లు ప్రక టించారు. ఐదేళ్ల కాలం సహకరించిన ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ కార్పోరేటర్లకు మాట్లా డేందుకు అవకాశం ఇవ్వాలని, కాంగ్రెస్ పారీ కార్పోరేటర్ గడుగు రోహిత్ ఏకంగా కౌన్సిల్‌లో తమను మాట్లాడనిం చటం లేదంటూ మేయర్ ఛాంబర్ తలుపులనుబద్దలు కొట్టే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ కార్పోరేటర్లతో ఛాంబర్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లా డుతూ రోడ్లపై కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగించే వారిపై మున్సిపల్‌సిబ్బంది, పోలీసులు వేధించడం దారుణ మని వీటిని అడ్డుకోకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఎలాంటి తీర్మానాలు ప్రవేశపెట్టకుండా ఎలా కౌన్సిల్‌సమావేశాన్ని బహిష్కరిస్తారని ప్రశ్నించారు.

**ఎజెండాపై చర్చ జరగాలి:నేలపై కూర్చుండి నిరసన**

మున్సిపల్ కార్పోరేషన్ చివరి జనరల్ బాడీ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చ జరగాలన్ని బిజెపి కార్పోరేటర్లు డిమాండ్ చేశారు. సమావేశాన్ని అర్ధాంతరంగ ముగించ టంతో వారు నేలపై కూర్చుండి నిరసన తెలిపారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు ఆధ్వర్యంలో కార్పోరేటర్లు నిరసన తెలిపారు. సమస్యలపై చర్చించకపోవటం సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు.

## ముగిసిన జాతర, ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

# పెద్ద ఎత్తున మల్లయోధులకు కుస్తీ పోటీలు

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని మొగిలి గ్రామ ంలో గత రెండు రోజులుగా జరుగుతున్న మహాలక్ష్మి జాతర శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ముగిసింది.ప్రతి సంవత్సరం లాగే ఈ జాతర,కుస్తీ పో టీలను ఆలయ కమిటీ,గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్య ంలో నిర్వహించారు.భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించి,ప్రధాన ఆలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యే కంగా అలంకరించారు.శుక్రవారం రాత్రి కన్నుల పం డువుగా ఆలయ రథ శోభయాత్ర ప్రధాన వీధుల గు ండా అంగరంగ రథ శోభయాత్ర ప్రధాన వీధుల గుం డా అంగరంగ వైభవంగా కొనసాగింది.గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఈ రథయాత్రలో పాల్గొని తమ మొక్కు లు చెల్లించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు ,హారతితో ప్రారంభమయ్యాయి.ఈ జాతరలో తినుబం డరాలు,ఆట వస్తువల దుకాణాలు భారీగా వెలిశా యి.జాతరను తిలకించడానికి పరిసర గ్రామాల నుంచి ప్రజలు,భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చిరు.మహిళ లు,యువతులు జాతరలో గాజులు,ఇతర వస్తువులను కొనుగోలు చేశారు.రంగుల రాట్నాల్లో చిన్నారు లు,యువతి,యువకులు కూర్చొని ఉల్లాసంగా కేరింత లు వేశారు.జాతర సాయంత్రం వరకు వైభవోపేతంగా కొనసాగింది.జాతర సందర్భంగా మల్లయోధులకు కు స్తీ పోటీలను భారీగా నిర్వహించారు.బాజ భజంత్రిల తో గ్రామస్తులు కుస్తీ పోటీల మైదానానికి చేరుకున్నా రు.ప్రారంభంలో చిన్నారులతో కుస్తీ పోటీలను ప్రారం భించారు.ఈ పోటీలను తిలకించడానికి పరిసర ప్రా ంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చా రు.బైంసా,ముధోల్,నిర్మల్,నిజామాబాద్ ప్రాంతా లతో పాటు మహారాష్ట్రలోని ధర్మాబాద్, ఉమ్రీ, భోక ర్,నాందేడ్,జాల్న,పర్భణి,పూణే,ఔరంగాబాద్ తదితర ప్రాంతాల నుంచి మల్లయోధులు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు.ప్రథమ బహుమతిగా రూ.7051 రూ, ద్వితీయ బహుమతిగా రూ.5051,రూపాయలను అం దజేశారు.గెలుపొందిన మల్లయోధులను ఆలయ కమి టీ,వీడీసి కమిటీ పూలమాలతో,శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.కుస్తీ పోటీల్లో పాల్గొని వి జయం సాధించిన ప్రతి మల్లయోధునికి బహుమతులు అందించారు.కుస్తీ పోటీల సందర్భంగా ఏలాంటి అ వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండ టానికి ఎస్ఐ రమేష్,ఆధ్వర్యంలో పోలీసుల గట్టి బ ందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ స ర్పంచ్ జాదవ్ పుండ్లిక్,మాజీ ఎంపిటిసిలక్ష్మ ణ్,పలు గ్రామాల సర్పంచ్లు ఎంపిటిసిలు,పంచాయతీ కార్యద ర్శి,పోలీస్ సిబ్బంది ఎఎస్ఐ భాను,ఉత్తమ్,అమర్నా థ్, పో లీస్ సిబ్బంది,గ్రామస్తులు,యువకులు పాల్గొన్నా రు.

## హాస్టల్ విద్యార్థుల కోసం దుప్పట్ల అందజేత

**ప్రజాపక్షం/మంచిర్యాల :** మంచిర్యాల జిల్లాలోని హాస్టళ్ళలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం జిల్లా పంచాయితీ కార్యద ర్శుల ఫోరం ఆధ్వర్యంలో పంచబోతున్న దుప్పట్లను జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్‌కు అందజేశారు. శనివారం పంచాయితీ కార్యద ర్శుల ఫోరం ఆధ్వర్యంలో పలువురు పంచాయితీ కార్యదర్శులు కలెక్టర్‌ను కలిసి 311 దుప్పట్లను అందజేసి ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శుల ఫోరం క్యాలెండర్‌ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధి కారి వెంకటేశ్వర్‌రావు, ఇంచార్జి డిఎల్‌పిఒ షేక్ సఫ్దర్ అలీ, మండల పంచాయితీ అధికారుల జిల్లా సంఘం అధ్యక్షుడు బాపురావు, కార్యదర్శి ఆజ్మీత్‌అలీతో పాటు వివిధ మండలాల మండల పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక, మట్టి అక్రమంగా తరలించినా అధికారులకు పట్టింపు లేదా?

మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు....

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని గోదావరినదిలో స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నేతృ త్వంలో ఇసుక, మట్టిని తోడి అక్రమంగా వందలాది లారీలలో తరలిస్తున్నా అధికారులకు పట్టింపు లేదా? అని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు మండిపడ్డారు. శనివారం మంచిర్యాల గోదావరినదిలో అక్రమంగా లారీల కొద్ది ఇసుక, మట్టిని తవ్విన ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, వందలాది లారీల ఇసుక అక్రమంగా ఇక్కడి నుండి తరలిస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లుగా ఉంటున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా గోదావరి నదిలో ఇసుక, మట్టి తీయడం వల్ల వర్షాకాలంలో గోదావరిలో నీరు వచ్చిన తర్వాత ప్రజలకు ఈ అక్రమ తవ్వకాల వల్ల ప్రాణాపాయం పొంచి ఉందని అన్నారు. గోదావరినదిలో జరుగుతున్న అక్రమ తవ్వకా లపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'అధ్యాపకుల సంఘం' క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ జూనియర్ కళా శాల అధ్యాపకుల సంఘం (711) ఆధ్వర్యంలో 2025 సంవ త్సర క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ శని వారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బండారి భాస్కర్, పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పొడిగింపు

మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి...

**ప్రజాపక్షం/మంచిర్యాల :** పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత ఫౌండేషన్ శిక్షణ కొరకు అభ్యర్థుల దరఖాస్తు గడువును ఫిబ్రవరి 15వ తేదీ వరకు పొడిగించినట్లు మంచిర్యాల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజే శ్వరి తెలిపారు. గ్రూప్ 1, 2, 3, 4 కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెల క్షన్ కమీషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మైనార్టీ అభ్యర్థులకు అనుభ వజ్ఞులైన శిక్షకులతో నాలుగు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని వివరించారు. ఆకస్తి గల మైనార్టీ అభ్యర్థులు ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీకులు తమ దరఖాస్తుతో అవసరమైన ధృవపత్రాలు జతపరిచి ఫిబ్రవరి 15వ తేదీలోగా జిల్లాలోని సమీ కృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని మొదటి అంతస్తు ఎఫ్‌5లో గల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాల యంలో పని వేళల్లో అందించాలని వివరించారు

# సిసి కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చు

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలుపాటించాలి

## బుగ్గారం ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** గ్రామాలోసిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే నేరాలను అరికట్టవచ్చని జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి అన్నారు.రోడ్డు భద్రతా మాసం సందర్భంగా శనివారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామంలో రోడ్డు భద్రత వ అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలకు అవగాహనా కల్పించారు.అంతకుముందు గోపులాపూర్ లో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం నందు ఎస్సై గ్రామస్తులతో కలిసి సిసి కెమెరాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ బల్లురి రామారావు, కమిటీ సభ్యులు,గ్రామస్తులు, గ్రామ పోలీస్ అధికారి,హెడ్ కానిస్టేబుల్ పులి రవి కుమార్తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి దేవాలయంలో, చర్చిలో, మసీదులతో పాటు గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్రామాల్లో దొంగతనాలు, మరే ఇతర నేరాలు జరిగినసిసి కెమెరాల ఏర్పాటుతో వాటిలో నిక్షిప్తమైన ఆధారాలతో వ్యక్తులను పట్టుకోవచ్చని ఎస్ఐ వివరించారు.వాహనాధారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలనీ సూచించారు.ఈ సందర్భంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన గోపులాపూర్ గ్రామస్థులను ఎస్ఐ శ్రీధర్ రెడ్డి అభినందించారు.

# వైద్య సేవలు అందించడంలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర

## వైద్యాధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ తరపున క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ డెంగ్యూ మరియు మలేరియా సీజన్లలో ల్యాబ్ టెక్నిషియన్ల పాత్ర మరువలేనిది అని అన్నారు. ఇదే విధంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సలీం, ఏ.ఎం.ఓ సత్యనారాయణ, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రీధర్, రాజేశం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాములు, సునంద్ రావ్,అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల శ్రేయోభివృద్ధికి శిక్షణ ఎంతో ఉపయోగం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**విద్యార్థుల శ్రేయోభివృద్ధికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ అన్నారు. శనివారం ఆర్మూర్‌లోని శ్రీ భాషిత పాఠశాలలో శుక్రవారం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అసెస్మెంట్ ప్రోడక్ట్ మేనేజర్ పద్మచే మల్టిపుల్ ఇంటలిజెన్స్‌పై ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థుల మానసిక సామర్థ్యాలు, అభ్యాసన పద్ధతులు అధ్యయన విధానాలపై చర్చించారు. అనంతరం మల్టిపుల్ ఇంటలిజెన్స్ అంటే ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన సామర్థ్యాలు ఉంటాయని వాటిని గుర్తించి ఆ సామర్థ్యాలు విద్యా విధానంలో ఎలా ఉపయోగపడుతాయో ఉపాధ్యాయులకు చెప్పారు.వీటిలో భాషాత్మక, లాజికల్, మ్యాథమెటికల్, సామాజిక, వ్యక్తిగత, కళాత్మక వంటి ఎన్నో రకాల ఇంటలిజెన్స్ ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో మల్టిపుల్ ఇంటలిజెన్సీ విద్యార్థులపై ఎలా ప్రభావం చూపుతుందో అలాగే ఉపాధ్యాయులు ఈ శిక్షణ పొందిన అవగాహనతో విద్యార్థుల అభివృద్ధి, నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి పెట్టి విద్యార్థులను ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోసం ఇలాంటి శిక్షణను ఉపాధ్యాయులకు ఏర్పాటు చేయడంలో శ్రీభాషిత పాఠశాల ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిఎంకె జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**పిఎంజె జ్యువెల్స్ 39వ నూతన స్టోర్స్‌ను నిజామాబాద్‌లో ప్రారంభించడంతో నిజామాబాద్ ప్రజలకు నాణ్యమైన డైమండ్స్ ఆభరణాలు లభించే అవకాశం ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శనివారం స్తానిక పూలాంగ్ చౌరస్తాలో పిఎంజె జ్యువెల్స్ డైమండ్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని పిఎంజె షోరూంల వరుసలో మరోకొత్త అవుట్‌లెట్‌ను నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమని అన్నారు. దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయిన పిఎంజె జ్యువెల్స్ ఆధ్వర్యంలోఅత్యుత్తమ కలెక్షన్‌తోపాటు ఇంతకుముందు చూడని డిజైనర్ ఆభరణాల శ్రేణి, హాండ్ మేడ్ ఆభరణాలు నిజామాబాద్ ప్రజలు నగలను కొనుగోలు కొరకు హైదరాబాద్, బొంబాయి వంటి నగరాలకు వెళ్ళే అవసరం లేదన్నారు. కార్యక్రమంలో పిఎంజె జ్యువెల్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ మహేశ్వరం మదన్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గడిల రాములు, పిఎంజె జ్యువెల్స్ నిజామాబాద్ స్టోర్ హెడ్ వద్నాల కమల్, పిఎంజె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పరీక్షలకు 3964 విద్యార్థులు గైర్హాజరు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో నవోదయా ప్రవేశ పరీక్ష శనివారం పూర్తయిందని నవోదయా ప్రిన్సిపాల్ మనుయోహనన్ తెలిపారు. ఇందులో భాగంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 28 పరీక్ష కేంద్రాల్లో మద్యాహ్నా 01.30 గం.ల వరకు ఈ పరీక్ష కొనసాగింది. పరీక్షకు 6040 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 3964 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. బాన్సువాడ మండలకేంద్రంలోని కోనా బాన్సువాడ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాధికారి రాజు పరిశీలించారు. విద్యార్థులు ఎలాంటి బెరుకు, బెంగ లేకుండా సజావుగా పరీక్ష రాయాన్నారు. డిఇఒ వెంట ఎంఇఒనాగేశ్వర్‌రావు, తహసీల్దార్ వరప్రసాద్‌లు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని నాగంపేట్ గ్రామానికి చెందిన ప్రమీల ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ రెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణను యువతి యువకులకు ఇస్తూ ఉచిత వసతి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న డీడీయుజికెవై జిల్లా డైరెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. 4 నెలల కాలవ్యవధి కలిగిన డోమెస్టిక్ ఐటి హెల్ప్ డెస్క్ అటెండెట్‌తో పాటు బేసిక్ కంప్యూటర్, డాటా ఎంట్రీ కోర్సులకు ఉచిత శిక్షణనిస్తామన్నారు. 1830 సంవత్సరాల లోపు వయువతీ యువకులు పదవ తరగతి పాసై ఉండాలని ఆసక్తి కలిగిన యువతి యువకులకు ఈనెల 20న నగరంలోని సుభాష్‌నగర్‌లోని ఎస్‌వి డిగ్రీ కళాశాలలో జరిగే కౌన్సిలింగ్‌కు ఎస్సెస్సీ మెమో, ఇంటర్, కులం, ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు బ్యాంకు పాస్‌బుక్, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గ్రామీణ యువతి యువకులకు ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించారు. ఇతర వివరాలకు 9014569533, 63097805035, 7702963287లను సంప్రదించాలన్నారు.

# పారదర్శకంగా సర్వే నిర్వహించాలి



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో నిర్వహిస్తున్న కొత్త రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. బోధన్ పట్టణంలోని 11, 25 వార్డులలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను శనివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కలిసి సర్వేను పరిశీలించారు. ప్రభుత్వ పథకాల కోసం సర్వే జరుగుతున్నందున అధికారులు పకడ్బందిగా సర్వేను నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కారోబార్ 14వ వర్ధంతి..

**ప్రజాపక్షం/మామడ:**మామడ మండలంలోని కోటికల్ గ్రామంలో గత 22 సంవత్సరాలుగా కరోబారిగా పనిచేసిన చిప్ప భూమయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చేసిన సేవలు మర్చిపోలేనిది అని అన్నారు.ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఉత్తమమైన పేరు సాధించి జిల్లాకు వన్నెతెచ్చేలా చేసిన ఆయనను మర్చిపోలేమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు నాయకులు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక టెక్నాలజీతో నిర్మల్ పోలీసులు




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో డిజిపితెలంగాణ ద్వారా ఆమోదించబడిన ఈ సాక్ష ఆప్ ను (అడ్వాన్స్ అండ్ ఇన్వెస్టిగేషన్) నిర్మల్ జిల్లా ఎస్పి డాక్టర్ జి.జానకి షర్మిల,అడిషనల్ ఎస్పి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సాక్ష మొబైల్ ఆప్ కొరకు ప్రతి పోలీస్ స్టేషన్ కి రెండు మొబైల్ ఫోన్‌లతో పాటు అదనంగా 128 జిబి మైక్రో ఎస్‌డి కార్డు కూడా ఇవ్వడం జరిగింది.ఈ మొబైల్ ఫోన్ లోని ఈ సాక్ష ఆప్ ద్వారా నేరానికి సంబంధించిన సాక్ష్యాలు చెదిరిపోకుండా సాక్ష్యాలను ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ రికార్డు చేయుట,ఆ రికార్డులను ఈ సాక్ష ఆప్ ద్వార కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా నేరస్తులకు త్వరితగతిన శిక్షలు విధించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పితో పాటు అడిషన్ ఎస్పి,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**ప్రజాపక్షం/పిట్లం:**మండలంలోని చిన్నకొడప్‌గల్ ఈనెల 16వ తేదీనా గౌరిగె సత్యవ్వను హత్య చేసిన కేసులో అనుమానితున్ని పట్టుకుని విచారించగా బంగారంపై ఆశపడి తానే హత్యకు పాల్పడినట్లు గౌరిగె రవి ఒప్పుకున్నట్లు బాన్సువాడ రూరల్ సీఐ టి.రాజేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం పిట్లం పోలీ స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి హత్యకు సంబందించిన వివరాలను వెళ్ళడ ఇంచారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గౌరిగె రవి తాగుడుకు బానిసై జులాయిగా తిరుగుతూ డబ్బులు అవసరమై తన మేనత్త అయిన సత్యవ్వను బంగారు ఆభరణాల గురించి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని, ఈ మేరకు అతన్ని మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## ఫిబ్రవరి 16న సేవాలాల్ జయంతి

బద్యానాయక్ రాథోడ్

**ప్రజాపక్షం/బాన్సువాడ** : సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 16న బాసర పుణ్య క్షేత్రంలో నిర్వహించే జయంతి ఉత్సవాలకు బంజారా సోదర సోదరీమణులు అధికసంఖ్యలో హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆలిండియా బంజారా శక్తిపీఠ్ ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు బద్యా నాయక్ రాథోడ్ అన్నారు. శనివారం వెంకటాపూర్‌లోని జగదంబా సేవాలాల్ దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రాజేష్ బాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు సింగ్ నాయక్, సొసైటీ వైస్ ఛైర్మన్ బన్సీలాల్, బలరాం సింగ్, అంబియ, సంగ్యా చందర్, మహేశ్, సురేష్, గోపి, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/నేరడిగొండ** : నేరడిగొండ మండలంలోని దర్భాతాండ గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రానికి శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,భూమి పూజ చేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేసుకుందామని అందరూ కలిసికట్టుగా అభివృద్ధికి పాటుపడదామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/రామగిరి** : మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆఫీసు సూపరింటేండ్ గా రెండున్నర సంవత్సరాలు పనిచేసి హైదరాబాద్ యూనివర్సిటీకి బదిలీపై వెళుతున్న రవికుమార్ కు శనివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రవికుమార్ ను గజమాల, జ్ఞాపికాలు, పూలమాలలు, శాలువాలతో కళాశాల లోని అన్ని విభాగాల కు చెందిన ఉద్యోగులు ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇఇసతీష్ కుమార్, లైబ్రరీ ఇన్చార్జి రమణ, ఏఆర్ కిషన్, పిడి పింగిల్ కృష్ణారెడ్డి, పరిపాలన అధికారి సుమన్, మేస్ కాంట్రాక్టర్ జక్కుల రామన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం /ఆసిఫాబాద్** : ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట నాయకుడు బండారు రవి కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రజ సమస్యల పై సిపిఎం పార్టీ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని, జిల్లాలో కూడా అనేక ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతుందని అన్నారు. ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో నిర్వహించే సీపీఎం పార్టీ రాష్ట 4వ మహాసభలను జయప్రదం చేయాలని, ఈ మహాసభలకు సీపీఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, రాష్ట కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరు అవుతున్నారన్నారు.ఈ మహాసభలను జయప్రదం చేయడానికి జిల్లా ప్రజానీకం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కుశన రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు. ముంజం ఆనంద్ కుమార్, రాజేందర్, టీకానంద్, మాలశ్రీ పాల్గొన్నారు.

## పలు చోట్ల ఘనంగా వర్ధంతి



**ప్రజాపక్షం/ఎడపల్లి** : ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీ రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని ప్రధాన కూడలిలో జైతాపూర్ సోసైటీ ఛైర్మన్ కరటూరి సత్యనారాయణతో పాటు పలువురు ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై తెలంగాణ సాంస్కృతిని ప్రతి బంబించేలా విగ్రహాల ఏర్పాటు చేసిన మహానుబావుడని కొనియాడారు. జైతాపూర్ గ్రామస్తులు రామాంజనేయ చౌదరి, కరటూరి కృష్ణారావు, సత్యనారాయణ, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామగిరి** : తెలుగుదేశం వ్యవస్థపకులు, విశ్వావిఖ్యాత నట సార్వాభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని వక్తలు కొనియాడారు. పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం వన్ వరల్డ్ వన్ పీపుల్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్. టీ. ఆర్ 29 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్వర్గీయ ఎన్. టీ. ఆర్ చిత్ర పటానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, పారిశుధ్య కార్మికులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వన్ వరల్డ్ వన్ పీపుల్ వ్యవస్థపకులు రాణావేణ లక్ష్మీ నారాయణ, బీ. సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్, ప్రముఖ చిత్రకారుడు, దళిత సంఘం నేత చిప్పకుర్తి సత్యనారాయణ, వివిధ రాజకీయ, సంఘాల నాయకులు శివలింగం, బత్తిని శ్రీనివాస్ గౌడ్, రెడ్డి శేఖర్ముదిరాజ్, తాటిపెల్లి శ్రీనివాస్ గుప్తా, చిప్పకుర్తి చంద్రయ్య, చిప్పకుర్తి కనకయ్య, పర్వతాలు యాదవ్, పొన్నం గణేష్ గౌడ్, దాసరి శంకర్, ఈదునూరి ఆదినారాయణ, ఆరెల్లి కొమురయ్య, మట్ట నర్సయ్య లతో పాటు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత

**ప్రజాపక్షం/రామగిరి**:తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలను అందించడం మనందరి బాధ్య త అని సునీత వెంకటేశ్వరరెడ్డి అన్నారు. రామగుండం3 అండ్ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వ ర్యంలో శనివారం స్థానిక సిఎన్‌సిఒఎ క్లబ్ నందు రామగు ండం3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలి వేణి సుధాకరరావు, విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్ జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. వేడుకలలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. వారు మాట్లాడు తూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహిం చే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని, ప్రస్తుత జీవన శైలిని దృ ష్టి లో ఉంచుకుని, ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు సన్మార్గంలో నడుస్తా రన్నారు. ప్రత్యేకంగా ప్రకృతి సో యగాల నడుమ కొలువైన ఏడుకొండల వెంకన్న నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టు



కుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివి ధ పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ1,2 ఏరియాల సేవా అధ్యక్షురాల్లు అనిత లలిత్ కుమార్, వనజా వెంకటయ్య, లలితా గు ప్త, లేడీస్ క్లబ్ కార్యదర్శి సి.హెచ్.గీతారాణి, సం యుక్త కార్యదర్శి హరిణి, కోశాధికారి ప్రసూన, కమిటీ సభ్యు లు లావణ్య, నిఖిత, కోమలిలతో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యు లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి** : తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్‌డిఒ మధుసూదన్‌కు జగిత్యాల డివిజన్ పరిధి లోని వివిధ గ్రామాల వృద్ధు లు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్‌డిఒ అదేశాల మేరకు శనివారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఎఒ తఫజుల్ హుస్సేన్ ఫిర్యాదు దారులు, వారి కుటుంబ సభ్యులతో విచారణలు నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన జేరిపోతుల అంజయ్య, పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామానికి ఉప్పుల లచ్చయ్య,ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన బైరం భూమమ్మ, ఎండపల్లి గ్రామానికి చెందిన బైకని లచ్చవ్వల తది తర , కుమారులను,కూతుర్లను,కోడళ్లను విచారించారు. తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ విచారణకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు,కూతుర్లకు,అల్లుళ్ళకు వృద్ధ తల్లిదండ్రుల పక్షాన ఎఒ ముందు తన వాద నలు వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రిబ్యునల్ తీర్పులు పాటించని వారిపై, నోటీసులు ఇచ్చినా హాజరు కానివారిపై చట్టపర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బక్కశెట్టి సాయి దామోదర్ అనే తండ్రిని కొడుతున్న కొడుకు మారుతి, కోడలు గంగవ్వలపై వృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 17(1) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కు ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్‌డిఒ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ విచారణలో ఎఫ్ఆర్ఓకొండయ్య, కౌన్సెలింగ్ అసిస్టెంట్ వెల్ముల ప్రకాష్‌రావు, ట్రిబ్యునల్ సెక్షన్ అసిస్టెంట్ పద్మజ,తదితరులున్నారు.

## ఐఎన్టియుసి కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శిగా బన్న లక్ష్మన్ దాస్ నియామకం

**ప్రజాపక్షం /మంచిర్యాల** : ఐఎన్టియుసి యూనియన్ సెంట్రల్ కమిటీ ప్రచార కార్యదర్శిగా బన్న లక్ష్మ ణ్ దాస్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు జి సంజీవ రెడ్డి, యూనియన్ జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా నియమకానికి సహకరించిన శాసన,పార్లమెంట్ సభ్యులు, ఐ ఎన్ టి యు సి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మన్న, సెంట్రల్ కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ నాయుడు, మందమర్రి ఏరి యా ఉపాధ్యక్షులు దేవి భూమన్న , అసంఘటిత కార్మిక విభాగం మందమర్రి ఉపాధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ కార్యకలాపాలను బాధ్యతతో సక్రమంగా నిర్వహిస్తూ కార్మికుల శ్రేయస్సు, యూనియన్ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



**ప్రజాపక్షం/ కాసిపేట** : మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ లో కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కొరకు జరుగుతున్న సర్వే తీరును మండల ప్రత్యేక అధికారి సాంబశివరావు పరిశీలించారు. శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ తీరును పరిశీలించి సర్వే ను పకడ్బందీగా చేయాలని, తప్పులు లేకుండా సర్వే చేయాలని ప్రత్యేక అధికారి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కొరకు జరుగు తున్న సర్వేను, ఆరోగ్య కార్యకర్త ఎఎన్ఎం చిన్నపిల్లలకు ఇస్తున్న టీకా తీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి షేక్ సేఫ్దర్ అలీ, సర్వే టీం లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు రజిత, పంచాయతీ కార్యదర్శి, తిరుపతి జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



**బాన్సువాడ/ప్రజాపక్షం**: బాన్సువాడ మండలంలోని మొగులన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుంకుడు మోరి తండాలో జరుగుతున్న రేషన్ కార్డు సర్వే తీరును శనివారం జిల్లావిద్యాశాఖ అదికారి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు లబ్దిదారుల ఎంపికకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## 20 నుంచి గ్రామసభలు

- తహసీల్దార్ శ్రీనివాస్ దేశ్ పాండే

**ప్రజాపక్షం/హాజీపూర్** : జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మొదలగు పథకాల యొక్క లబ్ధిదారుల ఎంపిక కొరకు ఈనెల 20 నుండి హాజీపూర్ మండలంలోని వివిధ గ్రా మాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తహశీల్దార్ శ్రీనివాసరావు దేశ్పాండే, ఎంపీడీవో ప్రసాద్ , మండల వ్యవసాయ అధికారి కృష్ణ ఒక సంయుక్త తెలిపారు. గ్రామసభల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామసభ పరిశీలన పెట్టి ఆరోజే లిస్టులను తయారు చేయడం జరుగుతుందనీ పేర్కొన్నారు. ఈ గ్రామసభలను సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించబడునని, రెవెన్యూ గ్రామాలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తారని తెలిపారు.

## బిసిల ఆత్మగౌరవాన్ని నిలిబెట్టిన ఘనత ఎన్టీఆర్‌దే : పుట్ట మధూకర్

పుట్ట మధూకర్

**ప్రజాపక్షం/మంథని**: బిసిల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టి రామారావు వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఎన్టిఆర్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.